# జూదం

ఎమ్. వి. వి. సత్యనారాయణ

రిక్షా స్టాండ్ బోసిగా వుంది. రిక్షాలు వుండటానికయితే స్టాండ్ నిండా వున్నాయి. కాని వాటిని అలంకరించడానికి ప్రయాణీకులే లేరు. స్టాండ్‌లో ఒక మూలగా రిక్షా వాళ్ళంతా కూర్చున్నారు. వాళ్ళ చేతుల్లో గులకరాళ్ళు కదులుతోన్నాయి.

పులీ—మేకా జూదం పసందుగా నడుస్తోంది.

వీర్రాజు జూదం ఆడుతోన్నాడన్న మాటే కానీ అతడి మనసంతా రోడ్డు మీదే వుంది. రాబోయే ప్రయాణీకుల మీదే వుంది. వరుసగా నాలుగు బేరాలు రావాలి. తన రిక్షా వరుసలో నాలుగోది. నాలుగో బేరం వస్తేనే తన రిక్షా కదులుతుంది.

వీర్రాజు పళ్ళు గిట్ట కరిచాడు. తన రిక్షా కదిలితేనే తన బతుకూ తన యింట్లో వాళ్ళ బతుకూ ముందుకు నడుస్తుంది. సన్యాసమ్మ రెండు రోజులుగా నూకల జావ కాచి పోస్తోంది. ఉన్న యిద్దరు పిల్లలూ మారాం చేసికానీ నూకల జావను గొంతులో పోసుకోవడం లేదు. తీరా యిద్దరికీ కూడా నాలుక రుచి తప్పింది. ఈ రోజయినా చేపలకూరా అన్నం తన పిల్లలకు అందించాలి.

"మేక నూనడపెహ!" అరిచాడు జాన్.

వీర్రాజు ఆలోచనలు గచ్చు మీదకు దిగాయి. గచ్చు మీద వలయం, దానికి అంటి పెట్టుకుని అడ్డ పట్టీలూ, నిలువు పట్టీలూ,... పులి తినబోతోంది తన మేకను. దానికి మరో మేకను అడ్డం వేసాడు.

మరో పులి కదిలింది.

వీర్రాజు నవ్వుకున్నాడు. ఈ ఆటలో అయిదు మేకలకో పులి. ఒక పులికో అయిదు మేకలు. పులి తన ఆహారంగా మేకను చంపగలదు. మేకలన్నీ కలిస్తే మాత్రమే పులిని బంధించ గలుగుతాయి. ఆటలో ఈ రెండో సులువు వుంది. తమ బతుకులలో నిజంగా వుందా?

ఆట ఆడుతోన్న వాళ్ళలో ఒకడు వులిక్కిపడి లేచాడు.

"రాజ మోహనంగారి పాలేరు" అన్నాడు అతడు.

రిక్షా పుల్లర్స్ అందరికీ స్పృహ తెలిసింది. రాజ మోహనం గారు తన పాలేరును రిక్షా స్టాండ్‌కి పంపించాడు. ఈ రోజు ఎవడికి మూడిందో?

"వీర్రాజూ!" అన్నాడు పాలేరు.

వీర్రాజు ఏమిటన్నట్టు చూశాడు.

"అయ్యగారు రిక్షా వేసుకుని నిన్ను రమ్మన్నారు." అన్నాడు పాలేరు.

వీర్రాజుకు గుండెలు దడ దడలాడాయి. "అయ్యగారు ఎప్పుడు వచ్చారు?" అన్నాడు. అడుగుతుంటే అతడి గొంతు తడారి పోయింది.

"ఇప్పుడే గోదావరి ఎక్స్‌ప్రెస్సుకు వచ్చారు."

"వెళ్ళి రారా... యివ్వలేక పోయానని చెప్పరా!" జాన్ ధైర్యం చెప్పాడు.

"ఏమని చెప్పాలా? వారం రోజులయి. రిక్షా అద్దె కట్టలేక పోయాను. ఏం చెప్పినా అయ్యగారు వూరుకుంటారా?"

"వూరుకోక ఏం చేస్తారా? ఆటో రిక్షాలు కొన్నారు ఆయనే. మన బేరాలు మట్టి కొట్టుకుపోయాయి."

"మనని తీసుకోమన్నారు కదా! తీసుకోకపోతే ఆయన దట్టా తప్పు?"

"ఆటో రిక్షాకి వెయ్యి రూపాయలు డీపాజిట్ ఎక్కడ కట్టగలం?"

వీర్రాజు నిట్టూర్చి "ఒరేయ్! మన గోడు ఎవడు పట్టించు కుంటాడ్రా? డబ్బు లేనివాళ్ళంటే అందరికీ లోకువే!" అన్నాడు.

"నువు వచ్చే దేమయినా వుందా? దగ్గరుండి తీసుకు రమ్మన్నారు."

వీర్రాజు మెల్లగా రిక్షా వైపు నడిచాడు. పాలేరు రిక్షా వెంటనే నడవసాగాడు.

"కూర్చో పోదాం!" అన్నాడు వీర్రాజు.

పాలేరు హుషారుగా రిక్షా ఎక్కి కూర్చున్నాడు.

పది నిమిషాల తర్వాత లంకంత బంగళా ముందు రిక్షా ఆగింది. వీర్రాజు బ్రేకు లాగికట్టి గేటులోంచి లోపలకు నడిచాడు.

రాజ మోహనంగారు మెయిన్ హాలులో కూర్చున్నారు. వీర్రాజు వైపు చూశారు. చూస్తూనే మీసం మీద చెయ్యి వేశారు. చేతి కదలికకు ఆయన ఒంటిన వున్న శిల్కు కమీజు సున్నితంగా గరగర లాడింది.

**వీర్రాజుకు వెర్రి నవ్వు పెదాలమీదకు వచ్చి ఆగింది. ఆమె అందరికీ రేషన్ సరుకులు విడిపిస్తుంది. తమకు మాత్రం విడిపించదు. తాను ఆమెకు డబ్బు ఇస్తేగదా! పిల్లలువంటింట్లో వెతుక్కుంటున్నారు. వీర్రాజు వాళ్ళని చూశాడు.**

"నువు ఏం మొహం పెట్టుకుని రిక్షా వేసుకునెళ్ళావ్‌రా?" మెయిన్ హాలులో — నిశ్శబ్దంలో — ఆయన గొంతు మరింత సీరియస్‌గా వుంది.

"అయ్యగారూ!" చేతులు కట్టుకు నిలబడ్డాడు వీర్రాజు.

"రిక్షా అక్కడ పెట్టి వెళ్ళి వారం రోజుల అద్దె తీసుకురా!"

"అయ్యగారూ! రిక్షా వుంటేనే ఆదాయం రావడం లేదు. అది లేకుండా ఎలా సంపాదించడం అయ్యగారూ!"

"ఒళ్ళు వుంది గదరా, కష్టపడు. అప్పుడు తెలిసి వస్తుందిరా — రిక్షాలో కూర్చుండి పెడల్ తొక్కి సంపాదించడం ఎంత సుఖమో!"

"సుఖం కాదు అయ్యగారూ! వైజాగ్ మెరకలూ పల్లాలూ... పేగులు తెగుతున్నాయి అయ్యగారూ!"

"ఒరేయ్, మాటలు నేర్చావురా, ఈ మాటలు కట్టిపెట్టు. డబ్బు సంపాదించుకుని రా.."

"అయ్యగారూ... కొంత గడువు యివ్వండి అయ్యగారూ..."

"ఏం? యింతసేపూ మాటాడిన మాటలు ఏమయ్యాయిరా?"

"అయ్యగారూ!"

"ఎదవ నా కొడకా! రిక్షాకి మూడు రూపాయల అద్దె కట్టలేని నా కొడకా — యింతసేపూ వెర్రి కేకలు పెట్టావేంరా?"

వీర్రాజు పిడికిలి బిగిసింది. వెంటనే నరాల బిగింపును సడలించు కున్నాడు. మొహంలో ఆ బిగింపు పొంగింది. మొహం ఎర్రబడింది.

"తమరు ఆటో రిక్షాలు దింపారు అయ్యగారూ..."

"హు.. దింపితే..? బిజినెస్సు చేసుకోవద్దంటావేట్రా?"

"అవి మా పొట్ట కొట్టాయి అయ్యగారూ!"

"వెర్రి వెధవా! వేటి బేరం వాటిదేరా!"

"కాదు అయ్యగారూ!"

"నోరుమూసుకుని బయటకు నడువ్వొరేయ్... డబ్బు తీసుకు వచ్చేకనే నాకు కనిపించురే..."

వీర్రాజు బతిమాలుకున్నాడు. రాజ మోహనం గారు లేచి "ఒరేయ్! చిన్నయ్యా!" అని పిలిచాడు.

పాలేరు పరుగెత్తుకొచ్చాడు.

"రిక్షాను షెడ్‌లో పెట్టరా..." రాజ మోహనంగారు మెల్ల వైపు కదిలారు.

పాలేరు బయటకు కదిలాడు. "వీర్రాజూ... లాభం లేదు.." అన్నాడు పాలేరు.

వీర్రాజు అతడి వెంట కదిలాడు. గేటు దాటి యిద్దరూ రిక్షాను సమీపించారు.

"నువు చెప్పి రిక్షాను యిప్పించలేవా?" అడిగాడు వీర్రాజు.

"ఇప్పుడు అయ్యగారు మన మాట వినరు. ఆయన బండిదిగి యింటికి రాగానే అమ్మగారు మీ మీద సూటిపోటి మాటలన్నారు. ఆయనకు మంట రేగింది. అద్దె కట్టకపోగా నువు అసలు కనిపించనే లేదట!"

"ఏం మొహంతో కనిపించను? రోజుకు మూడు నాలుగు రూపాయలు వస్తే నూకలు కొనుక్కోవడానికే చాలలేదు."

"మన కష్టాలు వాళ్ళకేం కావాలి?" రిక్షా మీద చెయ్యి వేశాడు పాలేరు.

తన గుండెల మీద ఎవరో చెయ్యి వేసి అదిమినట్టు గిలగిల లాడాడు వీర్రాజు.

పాలేరు అతడిని చూడలేనట్టు తల త్రిప్పుకుని రిక్షాను గేటులోంచి నడిపించ సాగాడు. వీర్రాజుకు గుండెలు బరవెక్కాయి. వెనక్కి తిరిగాడు. మెల్లగా నడుచుకుంటూ యింటికి వచ్చాడు. పిల్లలు యింటి ముందు ఆడుకుంటున్నారు. తండ్రిని చూడగానే ఆట ఆపారు.

"అమ్మ ఎక్కడరా?" అడిగాడు వీర్రాజు.

"బిల్డింగోళ్ళ రేషన్ బియ్యం, పంచదార తీసుకురమ్మన్నారు. వెళ్ళింది" అన్నాడు పెద్దవాడు.

వీర్రాజు తలూపి గుమ్మంలో చతికిల పడ్డాడు.

సన్యాసమ్మ క్వార్టర్సులో పని చేయడానికి వెళ్ళింది. వాళ్ళకు బజారు నుండి సరుకులు తెచ్చిపెట్టుతుంది. రేషన్ సరుకులు విడిపిస్తుంది.

వీర్రాజుకు వెర్రి నవ్వు పెదాల మీదకు వచ్చి ఆగింది. ఆమె అందరికీ రేషన్ సరుకులు విడిపిస్తుంది. తనకు మాత్రం విడిపించదు. తాను ఆమెకు డబ్బు యిస్తే కదా!

పిల్లలు వంటింట్లో వెతుక్కుంటున్నారు. వీర్రాజు వాళ్ళను జాలిగా చూశాడు. వాళ్ళు దేని కోసం వెతుక్కుంటున్నారో తనకు తెలుసు. ఏమైనా ఆదరువుల కోసం వెతుక్కుంటున్నారు.

"అమ్మ జావ కాచిందిరా?" అడిగాడు వీర్రాజు.

"కాచింది నాన్నా! మా యిద్దరికీ పెట్టేసింది."



అన్నది చిన్న పిల్ల.

వీర్రాజు నిట్టూర్చాడు. పిల్లలిద్దరికీ సరిపడేలాగా వుండి వుంటాయి నూకలు. మరి యిక ఈ పూటకు మరలా పొయ్యి వెలిగించదు సన్యాసమ్మ.

వీర్రాజుకు ఆలోచనలతో నుదురు ముడుతలు పడుతోంది.

చటుక్కున లేచి యింట్లోకి నడిచాడు. బల్ల చెక్కమీద రెండు గిన్నెల యిత్తడి కారియర్ వుంది. వీర్రాజు కారియర్ అందుకున్నాడు.

పిల్లలిద్దరూ అతడిని ఆశగా చూశారు.

"దీంట్లో ఏమీ లేదురా!" అతడి గొంతు గద్గదమయింది. మూత తెరిచి చూపించేవరకూ పిల్లలు ఒప్పుకోలేదు.

"అమ్మ వస్తుంది. అంతవరకూ ఆడుకోండిరా!" వీర్రాజు బయటకు కదిలాడు. పిల్లలు అతడిని నోరావులించి చూడసాగారు.

వీర్రాజు రోడ్డెక్కాడు. మార్కెట్లో ఇత్తడి కారియర్ అమ్మి డబ్బు అందుకున్నాడు. తిరిగి యింటికి చేరుకొన్నాడు. అప్పటికి సన్యాసమ్మ యింటికి వచ్చింది. వీర్రాజు తాను తప్పు చేసినట్టుగా ఆమెను చూశాడు.

"తప్పలేదే, మరోదారి తోచలేదు." అన్నాడు వీర్రాజు.

ఆమె వెటకారంగా చూచి, "ఉన్నవి అమ్ముకు తినడం బాగా నేర్చుకున్నావు. నీకు యింకో దారి ఎందుకు కనిపించు తుంది?" అంది.

"అది కాదే! రాజ మోహనంగారు రిక్షా లాక్కున్నారు. వారం రోజుల అద్దె కట్టకపోతే రిక్షా మనకు రాదు. రిక్షా లేకపోతే మనకు ఈ మాత్రం బతుకు కూడా వుండదు."

సన్యాసమ్మ మాట్లాడలేదు. చేటలో బియ్యం పోసుకుంది. గడప క్రింద కూర్చుండి రాళ్ళు ఏరుతోంది. పిల్లలు ఆటలో మునిగి వున్నారు.

"రిక్షాకు బాడుగ కట్టేశావా?"

"లేదు. యిప్పుడు వెళ్ళాలి!"

"త్వరగా వెళ్ళిరా! ఎసరు పెట్టాను."

"కూర ఏం వండుతావు?"

సన్యాసమ్మ గుంభనంగా నవ్వింది. "అర్థ రూపాయి యిచ్చింది ఆ అమ్మ! రేషన్ సరుకులు తీసుకు వచ్చినందుకు! చేపల కూర తీసుకు వచ్చాను."

వీర్రాజుకు లాలాజలం పొర నోటిలో కదిలింది. సంతోషంగా తలూపి మరల రోడ్డెక్కాడు. డబ్బు తీసుకుని రాజ మోహనం గారి భార్య రిక్షాను వదిలి పెట్టింది. వీర్రాజు అలవాటు పడిన స్టాండుకు బయలుదేరాడు.

మిగతా వాళ్ళు అతడి వైపు నిరాశగా చూశారు.

"ఇంత సేపటిలోనూ రెండు బేరాలు వచ్చాయిరా. నీ నాలుగో వంతుగా నీ చోటు నీకే వుంది." అన్నాడు జాన్.

"కానీ యిప్పుడు వీర్రాజుది రెండో నెంబర్ అయింది." మరో రిక్షా పుల్లర్ వెటకార మాడాడు.

వీర్రాజు నవ్వి వూరుకున్నాడు. మధ్యాహ్నం అయింది. వీర్రాజు ముందున్న రిక్షాకు బేరం తగిలింది. స్టాండులో యిక ముగ్గురు మాత్రమే ఆగగలిగారు. ఇళ్ళకు వెళ్ళిపోయారు మిగతా వాళ్ళు. వీర్రాజు కూడా రిక్షా వేసుకుని యింటికి బయలుదేరాడు.

సాయంకాలం మాత్రం వీర్రాజుకు రెండు బేరాలు తగిలాయి.

"ఏ మాత్రం సంపాదించావు?" అడిగాడు జాన్, బేరం మీద వెళ్ళబోతూ.

"అయిదున్నర" అన్నాడు వీర్రాజు.

జాన్ వెళ్ళిపోయాడు. ఆ రాత్రికి అయిదున్నరలో మూడు రూపాయలు రిక్షా అద్దెకే పోయింది. వీర్రాజు నిట్టూర్చాడు. మూడు రూపాయలు ఇవ్వవలసి రావడం నిజంగా దారుణం. రక్తం పీల్చి యిచ్చినంత పనయింది.

సన్యాసమ్మ రాత్రంతా సణుగుతూనే వుంది.

"ఈ బతుకు వెళ్ళదీయడం నా వల్ల కాదు బాబూ! ఎన్ని యిళ్ళకు వెళ్ళి ఎంత చాకిరీ చేయాలి?" ఏడ్చింది సన్యాసమ్మ.

"ఏం చేయమన్నావే? కూలి పనికి పొమ్మన్నావా? నెలాఖరు రోజులు — రిక్షా ఎవరెక్కుతారే?" అన్నాడు వీర్రాజు.

సన్యాసమ్మ వ్యంగ్యంగా చేతులి త్రిప్పింది. "ఇంత మహా పట్నం — నీ రిక్షా ఎక్కేవాడే లేడా?"


"లేవే — స్టాండులో బేరాలు లేవే!"

"బేరాలు వస్తాయని స్టాండులోనే కాచుక్కూర్చో — నోటిలోకి వచ్చి పడతాయి డబ్బులు!"

వీర్రాజు అటు ప్రక్కకి తిరిగి పడుకున్నాడు.

ఉదయాన్నే సన్యాసమ్మ గుర్తు చేసింది. "ఈ రోజు కాబూలీ బాకీ అతడు వస్తాడు."

వీర్రాజు రిక్షా ఎక్కేవాడల్లా ఒక్క క్షణం ఆగాడు.



కావాలి

ఓ వివాహ ప్రకటన ఇది—

"ఎమ్మే మూడో తరగతిలో
మూడో పర్యాయం పాసై వరకట్న
నిర్మూలన అంశం మీద రీసెర్చి
చేస్తున్న అందమైన యువకుడికి
కనీసం రెండు లక్షల ఆస్తిగల
అమ్మాయి కావాలి"

—కె.వి.సత్యనారాయణ మూర్తి
(కొండసముద్రం)

రిక్షాకు ఈరోజు కూడా గిరాకీ వుంటుందని ఏం వుంది? రోడ్లన్నీ తిరగాలి. ఈ రోజు తాను తిరుగుతాడు. కానీ కాబూలీ బాకీ అతడు బాకీ చెల్లు వేయకుండా ఆగడు కదా!

వీర్రాజు రిక్షాకు బ్రేకు లాగి కట్టాడు. నడుచుకుంటూ సిటీ బస్సు స్టాపులోకి వచ్చి నిలబడ్డాడు. బస్సులో జనరల్ ఆస్పత్రికి చేరుకున్నాడు. బ్లడ్ బ్యాంక్ ముందు ఆగాడు. కాంపౌండర్ అతడిని పలకరించాడు.

"రక్తం తీసుకుంటారా?" అడిగాడు వీర్రాజు.

కాంపౌండర్ అతడిని అతి మామూలుగా చూచి, "నీకు తాగుడు అలవాటుందా?" అన్నాడు.

వీర్రాజు తేలికగా చూచి, "త్రాగకుండానే బతుకు వెళ్ళమారడం లేదు. యిక తాగుడు కూడానా?" అన్నాడు.

"సిగరెట్ కాలుస్తావా?"

"లేదు బాబూ!"

కాంపౌండర్ విచిత్రంగా చూశాడు. "గదిలోకి పద. బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేయాలి." అన్నాడు.

వీర్రాజు గది లోపలకు నడిచాడు.

పావుగంట తర్వాత కాంపౌండర్ యిచ్చిన గ్లాసెడు పాలు త్రాగి పధ్నాలుగు రూపాయల పారితోషికంతో బయట పడ్డాడు. నెమ్మదిగా బస్‌స్టాప్‌కి వచ్చాడు. ఇల్లు చేరేసరికి మధ్యాహ్నం అయిం

పాలేరు యింటి ముందు వేచి వున్నాడు. సన్యాసమ్మ వంట చెరుకు నరుకుతోంది.


"నీ కోసమే గంట అయింది వచ్చి!" అన్నాడు పాలేరు.

"ఎందుకు?" అన్నాడు వీర్రాజు.

"అయ్యగారు బయటకు వెళ్లి నాలుగు చోట్లా తిరగాలట! నిన్ను వున్న ఫళంగా రమ్మన్నారు."

"నేనా? ఎందుకు?"

తెలీదు





డబ్బుందా?

హాస్పిటల్ దగ్గర పేషెంట్ల క్యూ— "ఏవండీ! డాక్టర్ హస్తవాసి మంచిదేనా? జబ్బులు త్వరగా నయం చెయ్యగలడా?" అడిగాడు రాజయ్య.

"మీకు డబ్బుందా?" అడిగాడు పక్కవాడు.

"లేదు మధ్యతరగతి వాడ్ని"

"అయితే మీ జబ్బు త్వరగా నయం చేస్తాడులెండి"

"ఎలా చెప్పగలరు?"

"అవునండి; మీలాంటి వాళ్ళని రోజూ తిప్పతూ కూర్చుంటే డాక్టరుకేం లాభం?" అన్నాడు క్యూలో మనిషి.

—బి.వి.ఎస్.బాబు (తెనాలి

"ఆటో రిక్షాలేమీ అందుబాటులో లేవు. నిన్ను రమ్మన్నారు."

"రిక్షా వేసుకునా?"

పాలేరు తలూపాడు.

వీర్రాజుకు చేతి నరాలు వణికి నట్టయింది. రిక్షామీద శక్తి కూడదీసుకుని చెయ్యి వేసాడు.

సన్యాసమ్మ అతడిని సమీపించింది. "అలా వున్నావేం?" అంది.

వీర్రాజు మొహం చెమటలు క్రక్కుతోంది. జేబులో చెయ్యి పెట్టి డబ్బు తీశాడు. పధ్నాలుగు రూపాయిలలో మరో ఆరు రూపాయలు కలిపి భార్య చేతిలో పెట్టాడు.

"కాబూలి బాకీకి యివ్వడానికి!" అన్నాడు వీర్రాజు రిక్షా కదుపుతూ.

రాజ మోహనం యింటి వద్ద పాలేరు రిక్షా దిగాడు. వీర్రాజు లోపలకు నడిచాడు.

"ఈ రోజు సాయంకాలం వరకూ నీకు పని! బయలుదేరుదామా?" అడిగాడు రాజ మోహనం గారు.

వీర్రాజు తలవూపాడు. రాజ మోహనంగారు ఎక్కి కూర్చున్నాక రిక్షా బయలుదేరింది. మధ్యాహ్నం రెండయింది. వీర్రాజుకు శోష వచ్చినంత పనవుతోంది.

మెయిన్ రోడ్లోంచి పోతోంది రిక్షా. రాజ మోహనంగారు కాలు మీద కాలు వేసుకు కూర్చున్నారు. వీర్రాజుకు చెమటలు కారతోన్నాయి. శరీరం అలసిన చెమట! నరాలు సేద దీర్చుకోవాలను కుంటోన్న చెమట! కండరాలు అలిసిపోయి అంగలార్చుతోన్న చెమటలు!

రిక్షా వెనుక వాహనాలు వస్తున్నాయి. జనం ఎండను సైతం లెక్క చేయకుండా సినిమా హాళ్ళకు పరుగులు తీస్తున్నారు. వీర్రాజుకు జనం అంతా సముద్ర కెరటాల్లాగా కదులుతోన్నట్టు తన రిక్షా చక్రం చుట్టూ చేరుతోన్నట్టు తోచింది.

ఆకలీ, శ్రమా కలస జూదం ఆడుతోన్నాయి.

వీర్రాజుకు తల విసిరింది.

"ఎటురా వారేయ్! అంత్ సైడుకు కోస్తావేం రా?" అరిచారు రాజమోహనం గారు.

స్కూటర్ వేగంగా వచ్చి రిక్షాను తాకిందో, రిక్షాయే స్కూటర్‌ను ఢీ కొట్టిందో ఎవరికయినా తెలిసేలోపు గా రిక్షా పల్టీ కొట్టింది. రోడ్డు ప్రక్కకు తిరగబడి మరో మొగ్గ వేసింది. వీర్రాజు బోర్లగిల పడ్డాడు. రాజ మో హనంగారు రోడ్డు మీద పడితే ఆయన మీదనుండి రాచుకుంటూ రిక్షా ప్రక్కకు మొగ్గ వేసింది.

వీర్రాజుకు ఏమయిందో తెలిసేలోపుగా ఎక్కడో కీళ్ళు కలుక్కుమంటున్నట్టూ, బట్ట వెచ్చ బడుతోన్నట్టూ తోస్తోంది.

రాజ మోహనం గారు మూలుగుతున్నారు. వీర్రాజు మూలగడం కూడా లేదు. అప్పటికే స్పృహ తప్పిపోయాడు.

వీర్రాజు కళ్ళు తెరిచేటప్పటికి బెడ్‌మీద వున్నాడు. మందుల వాసన. ఎక్కడో నీళ్ళు మరుగుతున్నాయి. నర్సులూ, హౌస్ సర్జన్లూ హడావుడిగా తిరుగుతున్నారు.

వీర్రాజుకు మగతగా వుంది. కీళ్ళ దగ్గర తిమ్మిరెక్కి వున్నాయి. ఎక్కడో ఎవరో మాట్లాడు కుంటున్నారు.

"పాపం! యితడు రిక్షా పుల్లర్ కాబోలు!"

"ఎముకలు చిట్లాయుట కదా!"

"పెద్ద ఫ్రాక్చర్స్! మోకాలి చిప్పలు చిట్లిపొయ్యాయి."

"రక్తం బాగా పోయిందట!"

"అవును అందుకే పాపం! అంటోంది. ఆసుపత్రిలో రక్తం లేదు ఇతడికి సరిపోయే తరగతి రక్తం!"

"అదేమిటి? కాంపౌండర్ వున్నదన్నాడు."

"అవును. ఒకే బాటిల్ వుంది." ఆ ప్రక్కకు చూడు...

"రాజ మోహనం గారు"

"ఈ రిక్షా పుల్లర్‌దీ ఆ రాజ మోహనం గారిదీ ఒకే రక్తం గ్రూపు ఆయనకూ రక్తం పోయింది కదా! పాపం! ఒకే బాటిలూ ఆయనకు ఎక్కిస్తారు."

"అవునులే! ఒక్క బాటిలే వుంటే ఏం చేస్తారు?"

"ఆ బాటిలు కూడా ఈ రోజు వుదయమే కలెక్టు చేశాడట కాంపౌండర్. కాంపౌండర్‌కి మంచి బహుమానం వుంది."

"బహుమానమా? ఎవరిస్తారు?"

"రాజ మోహనం గారు —"

వీర్రాజు తల ప్రక్కకు త్రిప్పాడు. కాంపౌండర్ విజయగర్వంతో వస్తోన్నాడు. అతడి చేతిలో రక్తం సీసా వుంది.

"రిక్షా పుల్లర్‌కే ఎక్కువ రక్తం పోయిందనుకో — కానీ రాజ మోహనం గారు పెద్ద బిజినెస్ మాగ్నెట్ కదా! అతడికే ముందు వైద్యం అందుతోంది."

"అవును. యిందాక ఆ మాటే అనుకున్నాము కదా!"

కాంపౌండర్ బాటిలు బిగించాడు. రాజ మోహనం గారి చేతి నరాలలోకి సూది గ్రుచ్చాడు. రక్తం చిక్కగా — నురగలు తేరి బొట్టు బొట్టు చొప్పున దిగుతోంది. మేకను పులి గొంతు పట్టింది. కోరలకు రక్తం అంటి బొట్టు బొట్టుగా రాలుతోంది.

వీర్రాజుకు మరల స్పృహ తప్పింది.

*

ఆనందం

